ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జపాన్‌లోని ఐచి-నగోయాలో జరిగిన ఆసియా పారా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పారా అథ్లెట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమవుతారు.

2. దేశంలో పరిశుభ్రమైన ఇంధన కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర మంత్రివర్గం 92 గిగావాట్ గంటల ఇంధనం నిల్వ పథకానికి ఆమోదం తెలిపింది.

3. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఔషధాల తయారీ లైసెన్స్‌లను తక్షణమే నిలిపివేసేందుకు వీలుగా 'డ్రగ్స్ రూల్స్-1945' లో కీలక సవరణలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.

4. అమెరికాలో జరిగిన 2026 మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ విజయం సాధించి కాంగ్రెస్‌లోని ఉభయ సభలపై పట్టు సాధించింది.

PM-ASIAN GAMES

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా పారా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత పారా అథ్లెట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సమావేశం అవుతారు. ఈ సందర్భంగా మోదీ క్రీడాకారులను అభినందించడంతో పాటు సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పారా క్రీడల్లో భారత అథ్లెట్లు 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్యాలతో కలిపి మొత్తం 114 పతకాలను సాధించి చరిత్రాత్మక

విజయాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్‌లు, పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, జాతీయ క్రీడా సమాఖ్యల సభ్యులు, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొంటారు.

NSD

UNION CABINET

దేశంలో పరిశుభ్రమైన ఇంధన కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర మంత్రివర్గం 92 గిగావాట్ గంటల ఇంధన నిల్వ పథకానికి ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... ఈ పథకం కింద 30 గిగావాట్ గంటల బ్యాటరీ నిల్వ, 60 గిగావాట్ గంటల పంప్డ్ స్టోరేజ్, 2 గిగావాట్ గంటల మేర వర్ధమాన ఇంధన నిల్వ సాంకేతికతలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

S/B- ASHWINI VAISHNAW

సిడిఎస్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి మీడియాతో మాట్లాడుతూ... నాలుగేళ్ల సేవా కాలం పూర్తి చేసుకుని నిష్క్రమించాల్సి ఉన్న అగ్నివీరుల సర్వీసును మరో రెండేళ్లపాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. ఇంతకుముందు తొలగించబడాల్సిన అగ్నివీరులలో 75 శాతం మందికి అదనంగా రెండేళ్ల సేవా కాలం పొడిగిస్తారని, ఆ తర్వాత ఆసక్తి ఉన్న అగ్నివీరులను సాయుధ బలగాలలో శాశ్వతంగా చేర్చుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పొడిగింపు కాలంలో వారికి మరింత మెరుగైన వేతనాలు అందించబడతాయని స్పష్టం చేశారు.

S/B- AGNIVEERS

NSD

AMIT SHAH - HARYANA VISIT

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ వీరుల స్మృత్యర్థం హర్యానా లోని అంబాలా కంటోన్మెంట్‌లో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభిస్తారు. 22 ఎకరాల విస్తీర్ణంలో, 8 వందల కోట్ల రూపాయల వ్యయంతో ఈ స్మారకాన్ని నిర్మించారు. ఈ

స్మారక చిహ్నంపై 1857 స్వాతంత్ర్య పోరాటానికి చెందిన 7 వందలకు పైగా అమరవీరుల పేర్లను బంగారు అక్షరాలతో లిఖించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి స్వాతంత్ర్య పోరాట గాథను ఈ స్మారకంలో సజీవంగా తీర్చిదిద్దారు. ప్రారంభోత్సవం అనంతరం అమిత్ షా అంబాలాలోని గాంధీ మైదానంలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

NSD

DRUGS DRAFT AMENDMENT

నాణ్యతా ప్రమాణాలు పాటించని ఔషధాల తయారీ లైసెన్స్‌లను తక్షణమే నిలిపివేసేందుకు వీలుగా 'డ్రగ్స్ రూల్స్-1945' లో కీలక సవరణలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. రోగుల భద్రత, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం లైసెన్స్ రద్దు లేదా సస్పెన్షన్‌కు ముందు షోకాజ్ నోటీసులు జారీ చేయడం వంటి సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అయితే తాజా సస్పెన్షన్ నిబంధనల ప్రకారం.. తయారీదారులు సమర్థవంతమైన రూట్ కాజ్ అనాలిసిస్ నిర్వహించి, తగిన దిద్దుబాటు చర్యలు అమలు చేసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుంది. ఈ ముసాయిదా సవరణలపై 30 రోజుల పాటు ప్రజాభిప్రాయాన్ని, సలహాలను కోరారు.

NSD

SECRETARY VIKRAM MISRI

కాట్మండులో నేపాల్ విదేశాంగ కార్యదర్శి అమృత్ బహదూర్ రాయ్‌తో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి విస్తృత స్థాయి చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, నేపాల్ ప్రధానమంత్రి త్వరలో భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశంలో ఇరు దేశాల విదేశాంగ కార్యదర్శులు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించడంతో పాటు, రెండు పొరుగు దేశాల మధ్య సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశాలను సమీక్షించారు.

NSD

VISTAR SCHEME

ప్రత్యేక పోక్సో కోర్టులతో కూడిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల కేంద్ర ప్రాయోజిత పథకాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి 2031 మార్చి 31 వరకు మరో ఐదేళ్లపాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ పథకం కోసం మొత్తం 3 వేల 788 కోట్ల రూపాయలకు పైగా ఆర్థిక వ్యయాన్ని కేటాయించారు. అలాగే, 2026-27 నుండి 2030-31 ఆర్థిక సంవత్సరాల వరకు 4 వేల 371 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 'విస్తార్' పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

NSD

RAJNATH SINGH

ఇండో-పసిఫిక్ భవిష్యత్తు - కేవలం సాంకేతికత ద్వారానే కాకుండా, దేశాలు ఆ సాంకేతికతను ఉపయోగించే దూరదృష్టి, భాగస్వామ్యాలు, దేశాల మధ్య నెలకొనే నమ్మకం ద్వారా రూపుదిద్దుకుంటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సామూహిక ప్రయత్నానికి తోడ్పడేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండో-పసిఫిక్ ప్రాంతీయ స్మారక సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి... భారతదేశ సముద్ర బాధ్యతలు కేవలం జాతీయ తీర ప్రాంతాలకే పరిమితం కాలేదని, అందరినీ కలుపుకొనిపోయే, నిబంధనలపై ఆధారపడిన క్రమానికి దేశం మద్దతు ఇస్తోందని తెలిపారు.

NSD

RAILWAYS - FESTIVE SEASON

దీపావళి, ఛత్ పూజ పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే విస్తృత ఏర్పాట్లు చేసింది. దేశంలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 'యాత్రి సువిధా కేంద్రాలు' పేరుతో ప్రత్యేక నిరీక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. టికెట్లు లేని, రైలు కోసం వేచి ఉండే ప్రయాణికుల కోసం ఈ హోల్డింగ్ ప్రాంతాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ప్లాట్‌ఫారమ్‌లపై రద్దీని నివారించడానికి, ప్రయాణికులకు సులభమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ సౌకర్యాలను రూపకల్పన చేసినట్లు తెలిపారు.

NSD

US ELECTIONS

అమెరికాలో జరిగిన 2026 మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ విజయం సాధించి కాంగ్రెస్‌లోని ఉభయ సభలపై పట్టు సాధించింది. ఈ పరిణామం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన రిపబ్లికన్ పార్టీకి పెద్ద రాజకీయ ఎదురుదెబ్బగా నిలిచింది. ఊహించని ఈ పరిణామంలో డెమొక్రాట్లు ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌ను కూడా కైవసం చేసుకుని, కాంగ్రెస్‌పై రిపబ్లికన్ల ఆధిక్యానికి తెరదించారు. దీంతో వాషింగ్టన్‌లో కొత్త రాజకీయానికి రంగం సిద్ధమైనట్లయింది.

NSD

SHUKLA MP-I 05.11.2026

PM-ASIAN GAMES

Prime Minister Narendra Modi will interact with members of the Indian contingent that participated in the Asian Para Games 2026, at the Indira Gandhi Sports Complex in New Delhi today. He will also address the gathering on the occasion.

India recorded its best-ever performance at the Asian Para Games held in Aichi-Nagoya, Japan, with 97 para-athletes winning a total of 114 medals. The medal tally includes 30 gold, 35 silver and 49 bronze medals. The programme will be attended by the medal-winning athletes, coaches, officials of the Paralympic Committee of India and the Indian Olympic Association, representatives of National Sports Federations, and officials of the Ministry of Youth Affairs and Sports.

CB/NARGIS/DIPENDRA/0410

The Union Cabinet has approved 92 Gigawatt-hour energy storage scheme to further strengthen India's clean energy programme. Briefing media this afternoon in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vashnaw said, the scheme will comprise 30 Gigawatt-hour of battery storage, 60 Gigawatt-hour of pumped storage and two Gigawatt-hour for emerging energy storage technologies.

[S/B- ASHWINI VAISHNAW -28 SECS]

Union Cabinet has also approved two year extension of Agniveers who were earlier set to exit after four years of service. Briefing media after the Union Cabinet meeting in New Delhi today, CDS General NS Raja

Subramani said, 75 per cent of Agniveers who had to exit will now be given an additional two-year engagement period, after which the willing Agniveers can enrol in the Armed Forces.

[S/B- AGNIVEERS -38 SECS]

General Raja Subramani said that under the scheme, the remaining 75 percent of Agniveers will now be offered an additional engagement period of two years. He said, upon the completion of this two-year period, all those Agniveers who are willing to continue will be enrolled into the Armed Forces. He said, the extension will come with higher remuneration.

<><><>

Cabinet has approved the continuation of the Centrally Sponsored Scheme for Fast Track Special Courts, including exclusive POCSO Courts, for a further period of five years from 1st April 2026 to 31st March 2031. The Scheme has a total financial outlay of over three thousand 788 crore rupees. Cabinet has also given nod to the 'Viksit Bharat Initiative for Statistical Transformation, Analytics & Research, VISTAR Scheme for 2026-27 to 2030-31 with an outlay of over four thousand 371 crore rupees.

<><><>

Defence Minister Rajnath Singh today said that the future of the Indo Pacific will not be shaped by technology alone but will be shaped by the wisdom with which countries use that technology, the partnerships they build and the confidence they create among nations. He added that India stands ready to contribute to this collective endeavour. Addressing the Commemorative Session of the Indo-Pacific Regional Dialogue in New Delhi, Mr Singh said that India's maritime responsibilities extend beyond its national coastline.

<><><>

Indian Foreign Secretary Vikram Misri held wide-ranging discussions with his Nepali counterpart Amrit Bahadur Rai in Kathmandu today, focusing on strengthening bilateral ties and preparations for the upcoming visit of Nepal's Prime Minister to India. During the meeting, the two Foreign Secretaries discussed various issues of mutual interest and reviewed prospects for further advancing cooperation between the two neighbouring countries.

<><><>

In the US, the Democratic Party has secured control of both chambers of the Congress in a sweeping victory in the 2026 midterm elections, dealing a major political setback to President Donald Trump and

his Republican Party. In a stunning reversal, Democrats captured the House of Representatives and the Senate, ending Republican control of Congress and setting the stage for a new era of political confrontation in Washington.

BS EP-I
30.10.2026
RAILWAYS - FESTIVE SEASON (with Voice Cast)

Indian Railways has geared up to manage the ongoing festive season rush of Diwali and Chhath Puja with extensive crowd management preparations underway at several railway stations. Ministry of Railways said that Indian Railways is developing dedicated passenger holding areas, known as Yatri Suvidha Kendras, at major railway stations across the country. This is being done to streamline passenger movement and ease congestion during periods of heavy footfall, including the festive season. The Yatri Suvidha Kendras, or Passenger Holding Areas, are being developed to provide dedicated space for unticketed and waiting passengers. Our correspondent reports that the facilities have been designed to ensure orderly passenger movement and provide a comfortable waiting environment.

(VC ENG/HIN ANAND)

The holding areas have been designed to accommodate passengers before they proceed to the platform area. Talking to Akashvani News, Northern Railway CPRO Himanshu Kumar Upadhyay said that in New Delhi Railway station, holding area is available for both reserved and unreserved class. He said additional RPF personnel have also been deployed at Railway stations to facilitate passengers.

(S/B CPRO - byte in mail)

At Anand Vihar Terminal, the Yatri Suvidha Kendra has 14 ticket counters, 16 CCTV cameras, four electronic display boards and seating for 20 passengers. The facility also has separate toilet facilities for male and female passengers, a Divyangjan toilet, an RO plant, 11 HVLS fans and a public announcement system. The aim is to reduce congestion on platforms, in circulating areas and at station approaches by providing designated spaces for waiting and ticketing. With Suparna Saikia, Anand Kumar, Akashvani News, Delhi.

<><>Suparna/1928 hrs

SHUKLA MP-I 05.11.2026

AMIT SHAH - HARYANA VISIT

Union Home Minister Amit Shah will inaugurate a martyrs' memorial in Ambala Cantt today, built in memory of the brave martyrs of the first war of independence in 1857. BJP leader and former minister Aseem Goel shared this information during a press conference in Ambala yesterday. He stated that this is not merely the inauguration of a memorial, but a historic occasion to express the nation's gratitude and pay tribute to the known and unknown heroes who sacrificed everything for the country's freedom. Mr. Goel mentioned that this grand memorial, constructed over an area of approximately 22 acres at a cost of around Rs 800 crore, will establish a distinct identity as a part of Haryana's historical heritage. The names of over 700 brave martyrs associated with the 1857 freedom struggle have been inscribed in golden letters at the memorial.

The BJP leader explained that the saga of the freedom struggle has been brought to life at the memorial through the use of modern technology. He noted that this will allow the younger generation not only to read about history in books but also to experience it firsthand. He further stated that following the inauguration of the martyrs' memorial, the Union Home Minister will address a large public meeting at Gandhi Ground in Ambala. Prior to this, Mr. Amit Shah will lead a padyatra (foot march) in Karnal organized as part of the Bharatiya Janata Party’s Loktantra Bachao, Arajakta Hatao campaign from Sector 12 to Mughal Canal of the city.

CB/ASHWANI SHARMA/CHANDIGARH/MAIL/0405